నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
మంగళవారం 20 జూన్ 2023

నేతాజీ యువజన సంఘం సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని భూంపల్లి గ్రామంలో నేతాజీ యువజన సంఘ సభ్యులకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో సన్మానించారు. సంఘ సభ్యులు గ్రామానికి మూడు లక్షల రూపాయల విలువ గల వైకుంఠరథం అందజేయడంతో సేవలను గుర్తించిన గ్రామపంచాయతీ పాలకవర్గం యువకులను పిలిపించి గ్రామ పెద్దల ద్వారా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత బాయ్, ఎంపీపీ గైని అనసూయ, ఉప సర్పంచ్ పసుల సాయిలు, గ్రామ రైతు బంధు అధ్యక్షులు నారాయణరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కాశీనాథ్, వార్డు సభ్యులు రాము సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నారెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేటకు చెందిన మొగ్గం లక్ష్మి మృతి చెందగా.. బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందని తెలుసుకొని సోమవారం నారెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, కుటుంబానికి మొదటి వరుసలో ప్రాధాన్యత ఇచ్చి, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారెడ్డి శ్రీనివాసరెడ్డి, దన్‌సింగ్, నరసింగరావు, కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి కేరాఫ్‌గా

విద్యాశాఖ

- డిప్యూటేషన్ రద్దుకు పైసలు డిమాండ్
- బయట ఎక్కడా చెప్పొద్దని హెచ్చరిక
- సర్వశిక్ష అభియాన్‌లో అదే తీరు
- ఒకే అధికారికి అన్ని బాధ్యతలు
- ఫిర్యాదులు వస్తే పండగే
- కేజీబీవీల నుంచి భారీగా వసూళ్లు
- ముక్కున వేలేస్తున్న సిబ్బంది



నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాలో అవినీతికి విద్యాశాఖ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. డిప్యూటేషన్ ఇవ్వాలన్నా రద్దు చేయాలన్నా అన్నింటికీ అమ్యామ్యాలు సమర్పించే స్థితికి చేరింది. దీనికితోడు ఎస్ఎస్ఓలో ఉన్న ఓ అధికారి మొత్తం విద్యాశాఖను శాసిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నెలవారిగా కేజీబీవీల నుంచి వసూళ్లు చేయడం తంతుగా మారింది. సిబ్బందిపై ఫిర్యాదులు వచ్చిందే తడవుగా ముప్పుతిప్పలు పెడుతున్నారు. అడిగినంత ముట్టజెప్పకపోతే సస్పెండ్ చేయిస్తానంటూ బెదిరిస్తున్నారు. ఇటీవల ఆర్థిక సంవత్సరం ముగింపు సమయంలోనూ కేజీబీవీలకు సంబంధించిన అకౌంట్ సెక్షన్ సిబ్బందితో జిల్లా కేంద్రంలో రహస్యంగా సమావేశం పెట్టి బిల్లులు క్లియర్ చేస్తానంటూ ఒక్కొక్కరి నుంచి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేశారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరిట విద్యాదినోత్సవం జరుపుతుండగా.. ఆ శాఖలోని అధికారులపై పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తడం గమనార్హం.

నిజామాబాద్ జిల్లాలోని డైట్ కళాశాలలో ఆఫీస్ సబార్డినేట్(అటెండర్)ను ఇటీవల డిప్యూటేషన్‌పై భీంగల్ పంపారు. ఆ స్థానంలో రాకాసిపేట్ జీహెచ్ఎస్ నుంచి ఒకరిని, శక్కర్‌నగర్ జీహెచ్ఎస్ నుంచి మరొకరిని డిప్యూటేషన్ చేశారు. అయితే రాకాసిపేట్‌లో సుమారు 800 వందల మంది విద్యార్థులు ఉండగా.. అక్కడ కేవలం ఒకే అటెండర్ ఉన్నాడు. కానీ డిప్యూటేషన్‌పై డైట్ కళాశాలకు పంపడం గమనార్హం. అలాగే శక్కర్‌నగర్‌లోనూ ఒకే అటెండర్ ఉండగా.. ఇదే విధంగా చేశారు. సాధారణంగా సిబ్బంది ఎక్కువగా ఉంటే వర్క్ అడ్జెస్ట్‌మెంట్‌లో డిప్యూటేషన్ చేస్తారు. కానీ ఒకే ఒక్కరు ఉండగా ఏ విధంగా డిప్యూటేషన్ చేస్తారని సదరు సిబ్బంది వాపోతున్నారు. బలవంతంగా డిప్యూటేషన్ వేశారని, దీన్ని రద్దు చేసేందుకు రూ.5 వేలు లంచం అడిగారని సిబ్బందిలో ఒకరు వాపోయారు. తమ కుటుంబంలో సమస్యలు ఉన్నాయని, డిప్యూటేషన్ రద్దు చేయాలని అడిగితే రూ.5 వేలు ఇస్తే సెటిల్ చేస్తామని విద్యాశాఖలోని ఓ సిబ్బంది సదరు అటెండర్‌తో బేరం కుదుర్చుకున్నాడు. పైగా ఈ డబ్బుల వ్యవహారం ఎవరికైనా చెప్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించడం గమనార్హం.

ఎస్ఎస్ఓలోనూ అదే తీరు..

సర్వశిక్షా అభియాన్‌లోనూ ఇదే తీరు కొనసాగుతోంది. ఆ విభాగంలోని అధికారి ఒకరిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నా సదరు అధికారికే అన్ని విభాగాల అదనపు బాధ్యతలు అప్పగించడం కొసమెరుపు. ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందంటే డీఈఓ కార్యాలయంలో ఏం జరుగుతుంది? ఏం జరగాలి? సదరు అధికారి కనుసన్నల్లోనే జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా కేజీబీవీ ఎస్ఓల నుంచి పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సదరు అధికారికి బయపడి బాధితులు సైతం ఫిర్యాదులు చేయడం లేదు. ఇటీవల బోధన్ డివిజన్‌లోని ఓ కేజీబీవీ ఎస్ఓపై ఫిర్యాదు వస్తే పారదర్శకంగా విచారణ జరిపి రిపోర్టు ఇవ్వాల్సింది పోయి.. 'నేను అడిగినంత ఇస్తే నీకు అనుకూలంగా నివేదిక ఇస్తా. లేకపోతే నీ ఇష్టం' అన్నట్టు తెలిసింది. దీంతో దిక్కుతోచనిస్థితిలో అడిగినంతా ముట్టజెప్పినట్టు సమాచారం. అలాగే ఆర్థిక సంవత్సరం ముగింపు సమయంలోనూ కేజీబీవీలకు సంబంధించిన అకౌంట్ సెక్షన్ సిబ్బందితో అనధికార సమావేశం నిర్వహించి వసూళ్లకు పాల్పడినట్టు తెలిసింది. సదరు అధికారిపై యూటీఎఫ్, డీటీఎఫ్, ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘాలు 2022, ఆగస్టు 19వ తేదీన ఫిర్యాదులు సైతం చేశాయి. సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని స్కూల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ.. ఉదాసీనంగా వ్యవహరించడం కొసమెరుపు.

ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటాం

– దుర్గాప్రసాద్, జిల్లా విద్యాశాఖాధికారి

డైట్ కళాశాల డిప్యూటేషన్‌కు సంబంధించి డబ్బులు అడిగినట్టు ఫిర్యాదులు రాలేదు. డిప్యూటేషన్‌లో భాగంగా డైట్ కళాశాలలో రిపోర్టు చేయాలని చెబితే కుటుంబ సభ్యులు అనారోగ్య అంశం మా దృష్టికి తెచ్చారు. కానీ డబ్బులు అడిగినట్టు మా దృష్టికి రాలేదు. ఇక ఎస్ఎస్ఓలో కేజీబీవీ అకౌంట్ సెక్షన్ సిబ్బందితో సమావేశం అయినట్టు నాకు తెలీదు. ఒకవేళ సమావేశం నిర్వహించి డబ్బులు అడిగినట్టు సదరు సిబ్బంది ఫిర్యాదు చేస్తే తప్పకుండా శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం.

ప్రయివేట్ పాఠశాలల్లో

స్టేషనరీ దోపిడీ..!


- పెన్నులు, పుస్తకాలు, కవర్లు విక్రయం
- యూనిఫామ్, షూస్, సాక్సులు కూడా
- మార్కెట్ కంటే అదనంగా దోపిడీ
- నోట్ బుక్స్‌కు స్కూల్ పేరుతో విక్రయం
- దోపిడీ అరికట్టాలంటున్న తల్లిదండ్రులు

నవతెలంగాణ-భిక్కనూర్

పిల్లలకు బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలనే ఆకాంక్షతో తల్లిదండ్రులు తమ పిల్లలను కాయ కష్టం చేసి, అప్పు చేసి అయినా సరే మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తుంటారు. నాణ్యమైన విద్యను అందించి, విద్యార్థుల జీవితాలను బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దాల్సిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇదే అదునుగా.. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు, స్టేషనరీ చార్జీలు వసూలు చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నాయి. కామారెడ్డి జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ఒకరికి మించి మరో యాజమాన్యం స్టేషనరీల పేరిట దోపిడీకి పాల్పడుతున్నారు. ఒకవేళ విద్యార్థులు తమరికి నచ్చిన చోట తీసుకుంటే ప్రైవేట్ విద్యాసంస్థలు ఒప్పుకోవడం లేదని, ప్రైవేట్ పాఠశాలలు చెప్పిన చోటే కొనుగోలు చేయాలని పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

అన్ని పాఠశాలల్లోనే..

ప్రైవేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్ట ప్రకారం విద్యార్థులకు కేవలం విద్యను మాత్రమే అందించాలి. చదువుకు సంబంధించిన పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులు, షూస్, సాక్సులు ఇతర వస్తువులు విద్యార్థులు బయట జనరల్ స్టోర్‌లో కొనుగోలు చేసుకోవాలి. ప్రస్తుతం ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థులకు చదువుతోపాటు, చదువుకు సంబంధించిన పుస్తకాలు, ఇతర వస్తువులు, దుస్తులు అన్ని పాఠశాలలోనే విక్రయిస్తున్నారు. మరికొన్ని ప్రైవేట్ పాఠశాలలు వారికి సంబంధించిన



జనరల్ స్టోర్‌లో ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

మార్కెట్ కంటే అధిక దోపిడీ..

విద్యార్థులు బయట కొనుగోలు చేయకుండా అన్ని అందుబాటులోనే ప్రైవేట్ పాఠశాలల్లోనే స్టేషనరీ వస్తువులు అందించినా.. బయట కంటే చౌక ధరలకు అందించాలి. కానీ బయట ధరలతో పోలిస్తే అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. నర్సరీ నుండి మొదలుకొని పదవ తరగతి విద్యార్థుల వరకు కావలసిన అన్ని స్టేషనరీ వస్తువులు పాఠశాలలోని విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నారు.

పాఠశాలలపై నిఘా కరువు..

జిల్లాలో ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థలు యథేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్న విద్యాశాఖ అధికారులు మాత్రం తనిఖీలు చేయకుండా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు కారణమవుతోంది. ఒకవైపు ఫీజుల దోపిడీ, మరోవైపు స్టేషనరీ, దుస్తుల దోపిడీకి పాల్పడుతున్న విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరుచున్నారు.

ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి



జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీ రోజురోజుకూ పెరుగుతోంది. స్టేషనరీ, దుస్తులు, పుస్తకాలు పాఠశాలలోని విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి.

– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్

స్టేషనరీ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



కామారెడ్డి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు సంబంధించిన స్టేషనరీ, పుస్తకాలు, దుస్తులు ఇతర వస్తువులు పాఠశాలలో, వారికి సంబంధించిన జనరల్ స్టోర్లలో విక్రయిస్తే పాఠశాలకు మెమోలు జారీచేస్తాం. విక్రయిస్తున్న పుస్తకాలను స్వాధీనం చేసుకుంటాం. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు వ్యవహరించాలి.

– డీఈఓ రాజు

అర్హులకే డబుల్ బెడ్ రూములు కేటాయించాలి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కల్యాపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్‌లు లో పూర్తి అయ్యాయని, వాటిలో అనర్హులు ఉన్నారని ఆరోపిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. నిరుపేదలను గుర్తించి పాత జాబితాను కాకుండా అర్హులైన వారికి వీటిని ఇప్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లక్ష్మీ గారి భూమయ్య, మండల నాయకులు బండారి పోశెట్టి, కిన్నెర మోహన్, పిల్లల లక్ష్మణ్, కిన్నెర స్వామి, బంటు రాము, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితుడికి 'వారధి' చేయూత

నవతెలంగాణ-పిట్లం

అగ్ని ప్రమాద బాధితుడికి వారధి స్వచ్ఛంద సేవా సంస్థ (బాన్సువాడ) సోమవారం చేయూత నందించారు. మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో నివాసముంటున్న పడమటి నగేష్ పంచాయతీ కార్మికుడి నివాసపు పూరి గుడిసె ఇటీవల దగ్ధమై సభ్యులు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలినందున వారధి స్వచ్ఛంద సేవ సంస్థ వారు స్పందించి బాధితుడికి బియ్యం, నిత్యావసర సరుకులతోపాటు రూ.2వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు గోపాల్ సింగ్ ఠాకుర్, ఉపాధ్యక్షులు ఎస్వీ కిషన్, సభ్యులు కృష్ణ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులుగా టీ.సాయిలు

నవతెలంగాణ- బోధన్

బోధన్ మండలం ఊట్‌పల్లి గ్రామ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులుగా టప్ప సాయిలు ఎన్నికయ్యారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా టప్పా సాయిలు (జర్నలిస్ట్), ఉపాధ్యక్షులుగా గైని సాయిలు, బెగరి అశోక్, దండు సాయిలు, ప్రధాన కార్యదర్శిగా కామారెడ్డి గంగాధర్, కోశాధికారిగా తడపు అబ్బయ్య(జర్నలిస్ట్), సంయుక్త కార్యదర్శులుగా మెదక్ చంద్రయ్య, బెగరి రవి, కదం శ్యామ్, సలహా దారులుగా ఆర్.పోశెట్టి (రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్), బొజ్జ వెంకటస్వామి(రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్), బెగరి సాయిలు (ఏఆర్ ఏఎస్ఐ), బొంది రాములు (ఏఆర్ ఏఎస్ఐ), మాతంగి రాములు, సందెల గాలయ్య, దండు సాయిలు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలోని కాంగ్రెస్ కార్యాలయంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సంతోష్ పాటిల్, మండల ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, బి.సి సెల్ మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భూపెల్లి కవీన్, బాలయ్య, సాయిలు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులను అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని 20 ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు మంజూరైన ఏకరూప దుస్తులను సర్పంచ్ ఎంఎస్ రమేష్‌కుమార్, ప్రధాన ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో నీల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కట్ట శ్రీనివాసరావు, పిఆర్‌టియు మండల అధ్యక్ష కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దేవిదాస్, రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెహమాన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్ వసతి గృహంలో

ఉరివేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం పట్టణంలో వెలుగు చూసింది. మెండోరా మండల కేంద్రానికి చెందిన గోలి రక్షిత (21) పట్టణంలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతోంది. స్థానికంగా ఉన్న ఎస్సీ వసతి గృహంలో ఉంటూ నిత్యం కళాశాలకు వెళ్తుంది. ఈనెల 1న వసతి గృహాలు ప్రారంభం కావడంతో ఆమె కళాశాలకు వెళ్తుంది. రోజువారీలాగే కళాశాలకు వెళ్లిన ఆమె రాత్రి భోజనం సమయంలో అందరితో కలిసి భోజనం చేయకుండా ఒంటరిగా గదిలోకి వెళ్ళింది. స్నేహితులు అడగగా తర్వాత తింటానని చెప్పింది. గదిలోకి వెళ్లి సుమారు



అరగంటకు పైగా గడి చినా బయటకు రాకపోవడంతో ఆందోళన చెందిన స్నేహితులు ఫోన్ చేశారు. ఫోన్ ఎత్తకపోవడంతో వార్డెన్ ఫర్జానా బేగం కిటికీలోంచి చూడగా ఫ్యానుకు చున్నీతో ఉరేసుకున్నట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమై గది తలుపులు పగలగొట్టి పోలీసులకు, వసతి గృహ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఆమెను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాలని సూచించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఆమె మరణించినట్లు వెల్లడించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని పరిశీలించారు.

విద్యార్థిని తండ్రి చిన్నయ్య బతుకుదెరువు నిమిత్తం గల్ఫ్ వెళ్ళగా తల్లి సత్యవ్వ వ్యవసాయ పనులు చేస్తున్నట్టు, చనిపోయిన విద్యార్థినికి అక్క హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నట్లు తెలిసింది. కాగా చనిపోయిన విద్యార్థిని తండ్రి గల్ఫ్ నుంచి వచ్చిన తర్వాత అంత్యక్రియలు నిర్వహించనున్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే విద్యార్థిని మృతి పట్ల తోటి విద్యార్థినులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు.

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

నవతెలంగాణ-ఆర్మూర్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జీపు జాత ఆదిలాబాద్‌లో ప్రారంభమై సోమవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి చేరుకుంది. జీపు జాతకు అంగన్వాడీ టీచర్స్ ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు



మాట్లాడుతున్న జయలక్ష్మి


అర్పించి అక్కడి నుంచి ర్యాలీగా అంగడిబజార్‌లో గల బాలాజీ ఫంక్షన్ హాల్ చేరుకున్నారు. ఈ సభకు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దేవగంగు అధ్యక్షత వహించగా జీపు జాత ముఖ్య వక్త అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి పద్మ, అంగన్వాడీ యూనియన్ ఆర్మూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు చంద్రకళ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి గోదావరి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మద్నూర్/జుక్కల్

మున్నూరు కాపులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర తరహాలో ఇక్కడి మున్నూరు కాపులకు ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం పిలుపు మేరకు సోమవారం మున్నూరు కాపులు పెద్ద సంఖ్యలో పాల్గొని మండల తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు మండల అధ్యక్షులు ఎస్ గంగారం, మున్నూరు కాపు మద్నూర్ గ్రామ అధ్యక్షులు డాక్టర్ బండి వార్ విజయ్ మాట్లాడుతూ.. మున్నూరు కాపులు ఓసీలతో పోటీ పడవలసిన దుస్థితి ఏర్పడిందని మున్నూరు కాపులు పూర్తిగా వెనుకబడి ఉన్నందున ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం బీసీల కులవృత్తులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించే కార్యక్రమం చేపట్టగా ఇలాంటి ఆర్థిక సాయం మున్నూరు కాపులకు కూడా అందించాలని కోరారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సందుర్వార్ హనుమాన్లు, ఉపాధ్యక్షులు సాయిలు, అనుమువార్ హనుమాన్లు, సెక్రటరీలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : మున్నూరు కాపులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ జుక్కల్ మండల తహసీల్దార్ గణేష్‌కు కాపుసంఘం మండల అధ్యక్షుడు అస్పత్ వార్ వినోద్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. కాపు సంఘం మండలాధ్యక్షుడు ఏ.వినోద్, పి.గంగాధర్, అనీల్, పండరి, దయాల్ రమేష్, కాపు సోదరులు తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్ : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మన ఊరు-మన బడిలో

నేడు 29 పాఠశాలలు ప్రారంభం

దశాబ్ది దినోత్సవంలో నేడు విద్యాదినోత్సవం

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు విద్యాదినోత్సవం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం జిల్లావ్యాప్తంగా మన ఊరు-మన బడిలో భాగంగా పూర్తయిన 29 పాఠశాలలు ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఈ పాఠశాలల్లో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశారు. ఇందులో భాగంగా బోధన్ నియోజవర్గంలో ఏడు, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గాల్లో ఆరు చొప్పున పాఠశాలలు ప్రారంభించనున్నారు. నిజామాబాద్ అర్బన్‌లో(3), బాన్సువాడలో 1 స్కూలు ప్రారంభించనున్నారు.

లారీ, ఆటో ఢీ.. ఒకరి మృతి

నవతెలంగాణ-బోధన్

లారీ, ఆటో ఢీకొన్న ఘటనలో ఒకరి మృతిచెందారు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని భవానీపేట గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు ప్రతి రోజు బోధన్ పట్టణానికి వచ్చి కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తారు. వారు ఎప్పటిలాగే సోమవారం సైతం బోధన్ పట్టణానికి వచ్చి కూరగాయలు అమ్ముకొని ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో అతి వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో ఆటో నుజ్జు నుజ్జు అయింది. అందులో ప్రయాణిస్తున్న లక్ష్మీ(48) అనే మహిళ అక్కడికక్కడ మృతి చెందింది. ఈ ఘటనపై బోధన పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ వివరాలు వెల్లడిస్తూ భవానిపేట గ్రామానికి చెందిన గాయకవాడ్ వీరేశంకు ఇద్దరు భార్యలు లక్ష్మీ(48), ప్రమీల(46) వారు నిత్యం బోధన్‌కు వచ్చి కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తారు. అందులో భాగంగా సోమవారం బోధన్ కు వచ్చి కూరగాయలు అమ్ముకొని పని పూర్తయిన తర్వాత అంబేద్కర్ చౌరస్తాలో భవానిపేట్ వెళ్లడానికి ఆటోను ఆశ్రయించారు. ఆటో బోధన్ పట్టణం సమీపంలోని పసుపు వాగు దాటిన తర్వాత ఎదురుగా అతి వేగంగా వస్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యం మూలంగా ఆటోను ఢీ కొట్టింది. దాంతో ఆటో నుజ్జు నుజ్జు అయి అందులో వారు ఇరుక్కుపోయారు. అందులో గాయక్వాడ్ లక్ష్మి అనే మహిళ ఘటన స్థలంలో మృతిచెందగా, ఆటో డ్రైవర్ అబ్దుల్ వాజీద్, మరో వ్యక్తి ఫసీ అహ్మద్, ప్రమీల తీవ్ర గాయాలతో ఉన్నారు. సమాచారం అందుకున్న మృతురాలి భర్త గాయక్వాడ్ వీరేశం ఘటన స్థలానికి వచ్చి చూడగా ఆయన ఇద్దరు భార్యలు ఆటోలో ఇరుక్కుని ఉన్నారు. స్థానికుల సహాయంతో వారిని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతివేగంగా నిర్లక్ష్యంగా లారీ నడపడంతో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతురాలి భర్త వీరేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పోడు పట్టాలివ్వకుంటే పోరాటం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

అర్హులైన వాళ్లందరికీ పోడు భూములకు పట్టాలు రాకపోతే ఎంత దాకా అయినా పోరాడుదామని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ అన్నారు. కింది దాకా సెక్రెటరీలకు పంపిన లిస్టులు చూస్తే ఆ జాబితాలో అర్హులైన వాళ్ల పేర్లు రాకపోవడం విడ్డూరంగా ఉంది అన్నారు. సోమవారం ఆర్డీఓ ఆఫీస్ ముందు గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. అధికారులు స్పందించి వెంటనే లిస్టులు పరిశీలించి భూమి ఉన్న అర్హులందరికీ హక్కు పత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో గిరిజనులను కూడగట్టుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్ నాయక్, జయరాం నాయక్, లింబనాయక్, సక్రు నాయక్ తదితర గిరిజనులు పాల్గొన్నారు.

టీయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల మౌన ప్రదర్శన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తమను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీలో జాక్ కోకన్వీనర్ డాక్టర్ వి. దత్తహరి ఆధ్వర్యంలో సోమవారం కంప్యూటర్ సైన్స్ బిల్డింగ్ వద్ద కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మౌన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమం లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు కాంట్రాక్ట్ డాక్టర్ ఆనంద్, డాక్టర్ నరసింహులు, డాక్టర్ పద్మ, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ శ్వేత, డాక్టర్ రమ్య, డాక్టర్ రామేశ్వర్ రెడ్డి ,డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శరత్, డాక్టర్ రామలింగం, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ నర్సయ్య, డాక్టర్ దేవరాజ్ శ్రీనివాస్, డాక్టర్ జలంధర్, డాక్టర్ శరత్, డాక్టర్ గోపి రాజ్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ సురేష్, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ డానియల్, డాక్టర్ జి శ్రీనివాస్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ గంగా కిషన్ పాల్గొన్నారు

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని ధర్మోర గ్రామానికి చెందిన సాయనోల్ల శ్రీనివాస్(32) చికిత్స పొందుతు సోమవారం మృతి చెందాడు. ఎస్ఐ యాదగిరిగౌడ్ కథనం ప్రకారం.. ఈ నెల 17న గొట్టుముక్కల గ్రామ శివారులో రెండు బైకులు ఢీ కొనడంతో మాదాపుర్ గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే వ్యక్తి ధర్మోర గ్రామానికి చెందిన శ్రీనివాస్‌ను బైక్ తో ఢీకొన్నాడు. గాయపడ్డ శ్రీనివాస్‌ను చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. భార్య లక్ష్మీదేవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆకుపచ్చని తెలంగాణ నిర్మాణం సీఎం కేసీఆర్ లక్ష్యం

- హరితహారం సృష్టికర్త ముఖ్యమంత్రి కేసీఆర్
- ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్
- గ్రామగ్రామాన హరితోత్సవం

నవతెలంగాణ-విలేకరులు

డిచ్‌పల్లి: హరితహారం సృష్టికర్త ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఎందరో ముఖ్యమంత్రులుగా చేసిన అడవులు, మొక్కల పెంపకం పట్ల శ్రద్ధ తీసుకో లేదని, రాష్ట్రంలో మరో పామాయిల్ హరితహారం ఉద్యమం వస్తుందని, ఆకుపచ్చని తెలంగాణ రాష్ట్ర నిర్మాణం సీఎం కేసీఆర్ లక్ష్యమని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి సెంట్రల్ ఫారెస్ట్ నర్సరీలో 'హరితోత్సవం' కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు జిల్లా యువ నాయకులు, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలివేరీ దాస్ , సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, ఎఫ్‌డిఓ రాంకిషన్,ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారిని హిమచందన, డిప్యూటీ రేంజ్ అధికారులు శ్రీనివాస్, ఆసిఫోద్దిన్, సెక్షన్ అధికారులు ఎల్ సురేందర్, అనంద్, సుబ్బారావు, బాబురావు, రాజేశ్వర్ రావు,బిట్ అధికారులు, స్టికింగ్ ఫోర్స్ సిబ్బంది, తహసిల్దార్ టివి రోజా, ఎంపిడిఓ రాములు నాయక్, ఎంపిటిసిలు చింతల దాస్, మారంపల్లి సుధాకర్, కచ్చకాయల అశ్విని శ్రీనివాస్, డీకోండ సుదిర్, విజయ్ కుమార్,పాశం నర్సింలు, డిచ్ పల్లి ఎంపిటిసి లఫోరం అధ్యక్షులు సాయిలు, వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌రూరల్ : సారంగపూర్ అర్బన్‌పార్క్‌లో మొక్కను నాటుతున్న మేయర్, తదితరులు



డిచ్‌పల్లి:ఇందల్‌వాయి మండలకేంద్రంలోని తిర్మన్‌పల్లి ఫారెస్ట్ నర్సరీలో

మెండోర :తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మెండోరా మండలం పోచంపాడు గ్రామంలో హరితహారం కార్యక్రమంలో నిజామాబాద్‌జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. హరితహారం కార్యక్రమాన్ని గురుకుల పాఠశాల విద్యార్థినులతో కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం హరితవనంలో చెట్లను నాటారు. అంతకుముందు గ్రామ సర్పంచ్ మిస్బొద్దిన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను శాలువాలతో పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు మనమిచ్చే సంపద కాలుష్యం లేని వనరులని, అది చెట్ల వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ మిస్బొదిన్, ఉప సర్పంచ్ సంపంగి సతీష్, సెక్రటరీ భోజన్న, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు మొక్కలను నాటి, నీళ్ళు పోశారు. పలుచోట్ల మొక్కలు నాటి వాటికి రక్షణగా కంచెలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే హరితహారంలో నాటిన మొక్కల చుట్టూ ఉన్న పిచ్చి గడ్డిని, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. హరితహారం చెట్ల వద్ద అందంగా అలంకరించి ముగ్గులు వేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



మెండోరాలో..



కమ్మర్‌పల్లి మండలంలో..



మోర్తాడ్ మండలం దొన్‌కల్‌లో..

నిజామాబాద్ రూరల్ :సారంగాపూర్ అర్బన్ పార్క్ జిల్లాకే తల మాణికమని నిజామాబాద్ నగర మేయర్ నీతు కిరణ్ అన్నారు. నగర మేయర్ నీతు కిరణ్ మాట్లాడుతూ... నిజామాబాద్ లోని సారంగపూర్‌లో గల అర్బన్ పార్క్‌లో హరిత దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. చెట్టును మనం కాపాడితేనే ఆ చెట్టు మనల్ని కాపాడుతుందని తెలిపారు. నుడా డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ హరితహారానికి అంబాసిడర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. అశోకుడు చెట్లు నాటెనని పుస్తకాల్లో చదివామని, ఇప్పుడు కేసీఆర్ చెట్లు నాటెనని రాబోయే తరాల వారు చదువుతారని అన్నారు. కార్యక్రమంలో గ్రీన్ జనార్ధన్, కార్పొరేటర్ కుర్దస్, ఉమారాణి, అక్బర్ హుస్సేన్, మధు, రాఘవేందర్, మల్లేష్ యాదవ్, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు అంతరం మొక్కలు నాటారు.

కంఠేశ్వర్: నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమీషనరేటు పరిధిలో హరిత హారం కార్యాక్రమం నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయాలు, డివిజన్ కార్యాలయలలో హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన హరితదినోత్సవంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. మధుసుధన్ రావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి పిల్లలకు కానుకగా ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (ఏఆర్) గిరిరాజు, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీశైలం, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ప్రతాప్ కుమార్, టౌన్ సిఐ వెంకటనారాయణ, ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, ఐటి కోర్ సిఐ ముఖీద్ పాషా, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలం మల్కాపూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీపీ బానోత్ అనుష ప్రేమ్ నాయక్ ఆధ్వర్యంలో 100 మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్, సర్పంచ్ కేతావత్ హరిచంద్ నాయక్, ఉప సర్పంచ్ రామావత్ మోతి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, గ్రామ సెక్రెటరీ సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్ రావ్, వీడీసి అధ్యక్షులు శేఖర్, క్యాషియర్ రాజారెడ్డి సెక్రెటరీ సుధాకర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: మండల కేంద్రంలోగల క్రీడా ప్రాంగణంలో మాస్ ప్లాంటేషన్ నిర్వహించారు. ఇందులో 200 మొక్కలు నాటారు. ఎంపిపి లతా కన్నీరం జడ్పిటిసి కమల నరేష్, సర్పంచ్ కృతం రవి, ఎంపిడివో లింగం నాయక్ , ఎంపివో ఈక్బాల్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, సెక్రటరీ పాల్గొన్నారు.

మోపాల్ మండలంలోని న్యాల్కల్ గ్రామంలో సర్పంచ్ ఆర్ గంగా ప్రసాద్ మొక్కలు నాటారు. ఉప సర్పంచ్ సతీష్ గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేష్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. మోపాల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో సౌత్ రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, ఎస్సై మహేష్ తో కలిసి దాదాపుగా 30 మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎస్సైలు రమేష్ బాబు మరియు దయల్ సింగ్ కానిస్టేబుల్ చారి తదితరులు పాల్గొన్నారు

ముప్కాల్: మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, నల్లూర్, కొత్తపల్లి, నాగంపేట్, రెంజర్ల, వెంచిర్యాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలను నాటారు. ముప్కాల్ మండల కేంద్రంలో ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్‌తో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటిసి, వైస్ ఎంపీపీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కో అప్షన్ సభ్యులు, ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీవో, ఏవో, ఏఈ, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీలు, నాయకులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండలం దొనకల్ గ్రామంలో సోమవారం తెలంగాణ హరితోత్సవం సర్పంచ్ కత్తి లావణ్య ప్రారంభించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో తెలంగాణ హరితోత్సవం ను తాము సైతం గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో జాతీయ రహదారి నుండి గ్రామం వరకు 400 మొక్కలను నాటే లక్ష్యాన్ని తాము ఏర్పరచుకున్నట్లు తెలిపారు. రహదారికి ఇరువైపులా మొక్కలను నాటి తెలంగాణ హరితోత్సవ%శీ% ఘనంగా నిర్వహించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటి పెరుగుదలకు కృషి చేయాలని గ్రామస్తులకు సూచించార కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్:మండలంలోని చిన్నాపూర్, మామిడిపల్లి గ్రామ శివారులోని అరణ్య అర్బన్ పార్క్‌లో తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆశాన్న గారి జీవన్ రెడ్డి, జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ చింత మల్లారెడ్డి, ఎంపీడీఓ క్రాంతి, ఎంపీపీ మస్త ప్రభాకర్, టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు అలుక కిషన్, అటవీశాఖ అధికారులు, మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీసు సిబ్బందితో ఎస్సై యాదగిరిగౌడ్ హరితోత్సవంలో మొక్కలు నాటారు.



మోపాల్: పోలీస్‌స్టేషన్‌లో..



మాక్లూర్‌లో..

నా పోస్ట్‌లోకి.. నేను వెళ్ళిపోతాను

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



మాట్లాడుతున్న అధికారులు

నాపోస్ట్‌లోకి నేను వెళ్లిపోతానని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. జిల్లా వ్యవసాయశాఖలోని అధికారులు, సిబ్బంది, మమ్ములను ఇబ్బంది పెడుతున్నారని జిల్లా కార్యాలయంలో ఏడిఏ, ఏఓ, ఏఈఓల జేఏసీ మల్లయ్య సమక్షంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయాధికారిని ఒక్కొక్కరుగా ప్రశ్నించ సాగారు. ఏడిఏ లు, ఏఈఓలు, ఏవోలు ఉద్యోగులందరినీ వేధించడం, అవమానించడం, మనశ్శాంతి లేకుండా చేయడం అలవాటుగా పెట్టుకుని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఉద్యోగులందరూ విమర్శించారు. దశాబ్ది ఉత్సవాలలో ప్రొటోకాల్ పాటించడం లేదని, మంత్రిఅడగగానే సమాచారం అందించలేదని జిల్లా వ్యవసాయ అధికారికి ఇబ్బంది పెట్టారని, ఇలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా వ్యవసాయ అధికారి బదులిస్తూ నేను ఈ పోస్టులో ఉండను, నా పోస్టు (హోదా)లోకి నేను వెళ్ళిపోతానని నిక్కచ్చిగా చెప్పారని తెలిపారు.

విద్యతో పాటు నైతిక విలువలు నేర్పాలి

క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న అల్జాపూర్ శ్రీనివాస్

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యతోపాటు పిల్లలకు నైతిక విలువలు నేర్పాలని క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని టీచర్స్ కాలనీలో సోమవారం క్షత్రియ పాఠశాల ప్రారంభోత్సవంలో భాగంగా తల్లిదండ్రులు-విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.. క్షత్రియ విద్యా సంస్థల్లో విద్యతోపాటు నైతిక విలువలు, జాతీయ భావాలు, సంస్కృతీ సంప్రదాయాలను నేర్పటం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవంగా ఉండాలని ఉద్ఘాటించారు. ముఖ్య అతిథి న్యాయవాది. శ్రీధర్ మాట్లాడుతూ.. మంచి జాతీయ భావాలు కలిగిన కుటుంబంతో నడపబడుతున్న క్షత్రియ పాఠశాలను ప్రారంభించడం సంతోషానిచ్చే విషయమని చెప్పారు. కౌన్సిలర్ కొంతం మురళి మాట్లాడుతూ.. దూర ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రయాసలకు లోను కాకూడదనే సదుద్దేశంతో కార్పొరేట్లకు ధీటుగా 22 సంవత్సరాల నుండి నాణ్యత, గుణాత్మక అనే ప్రమాణాలతో ఉన్నత విద్య - పరిపూర్ణ వ్యక్తిత్వం క్యాప్షన్‌తో క్షత్రియ విద్యా సంస్థలు పని చేయటం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో బ్యాంక్ అఫ్ ఇండియా రిటైర్డ్ మెనేజర్, పుప్పాల రాజేందర్,పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్, ఆల్జాపూర్ లక్ష్మీనారాయణ, గంగాధర్,దేవేందర్,అక్షయ్ పరీక్షిత్తు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుప్త నిధికోసం గూపన్‌పల్లిలో తవ్వకాలు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

గూపన్‌పల్లి గ్రామానికి చెందిన ఇందూరు గంగాధర్ తన ఇంట్లో ఏదో గుప్త నిధి ఉన్నదని తవ్వకాలు చేశారు. ఈ సమాచారం నిజామాబాద్ రూరల్ ఎస్ఐ లింబాద్రికి సోమవారం తెలియడంతో సిబ్బందితోపాటు అక్కడికి చేరుకున్నారు. గంగాధర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



గుప్తనిధికోసం తవ్విన గుంత

ప్రతి ఒక్కరుకూ మొక్క నాటాలి

నవతెలంగాణ-మోర్తాడ్

దశబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న తెలంగాణ హరిత ఉత్సవంలో భాగంగా మండలం దొన్‌కల్ గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ హరిత ఉత్సవంలో మొక్కలు నాటి వాటి ఎదుగుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. సోమవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ హరిత ఉత్సవంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం హరిత విప్లవం కోసం కృషి చేస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ భూములతో పాటు తమ ఇంటి వద్ద ఒక మొక్క నాటి వాటి ఎదుగుదలకు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ సింహాచలం. సర్పంచ్ దేవన్న, డీఎఫ్ఓ వికాస్ మీనా, ఎఫ్ డి ఓ భవాని శంకర్, ఎఫ్ ఆర్ ఓ రవీందర్, తాసిల్దార్ బావయ్య, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు ప్రభుత్వమే అందజేయాలి

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-సిరికొండ

ఖరీఫ్ సీజన్ మొదలైనందున, రైతులకు సరిపడా అన్ని రకాల ఎరువులు, విత్తనాలు ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గఫ్ఫార్ మియాకు వినతి పత్రం అందించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య, ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్ మార్క్స్ మాట్లాడుతూ.... రబీ సీజన్లో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారన్నారు. మొక్కుబడిగా సర్వేలు నిర్వహించి చివరకు చేతులెత్తేశా రని వారన్నారు. పంటనష్ట పరిహారం కింద కేంద్రం 20వేలు, రాష్ట్రం 20వేల చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నిమ్మల భూమేష్,ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల ఎల్లయ్య, మండల నాయకులు గులాం హుస్సేన్, రామడుగు గంగారెడ్డి, సిరికొండ శివరాజ్, కట్ట ఉషన్న, షావుకారి, పి వై ఎల్ మండల అధ్యక్షులు బి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది సమన్వయంతో మొక్కలు నాటాలి

ఎంపీపీ గౌతమి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

విద్యుత్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని ప్రజా ప్రతినిధులు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ లోలపు గౌతమి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వేదికలను అధికారులు ప్రవేశపెట్టారు. హరితహారంలో నాటిన మొక్కలను కరెంటు తీగల కింద ఉన్నాయని పేర్కొంటూ విద్యుత్ సిబ్బంది తొలగిస్తున్నారని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డుకు ఇరువైపులా 30 ఫీట్లు వదిలి మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు సూచించారు. అధికారులు సమావేశం పురోగతి నివేదికలు ఎందుకు సమర్పించడం లేదని సభ్యులు ప్రశ్నించారు. గత సమావేశానికి, ప్రస్తుత సమావేశానికి మధ్య జరిగిన అభివృద్ధిపై పురోగతిని తెలుసుకోవడానికి ఆస్కారం లేకుండా పోయిందని సభ్యులు వాపోయారు. సభ్యులకు తప్పనిసరిగా సమావేశవం నివేదికలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు పరిహారం అందిందా? అని సభ్యులు ప్రశ్నించగా వ్యవసాయ అధికారి అందలేదని సమాధానం ఇచ్చారు. సమావేశంలో ఎంపీడీవో సంతోష్‌రెడ్డి, తహసీల్దార్ సురేష్, ఇంచార్జి మండల పంచాయతీ అధికారి మైలారం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

26న డివి కృష్ణ ప్రథమ వర్ధంతి

నవతెలంగాణ-సిరికొండ

తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ప్రజాపంథా మార్గ నిర్దేశకుడు డివి కృష్ణ ప్రథమ వర్ధంతిని విజయవంతం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గడ్కోల్ గ్రామంలో భారతదేశంలో విప్లవ ఉద్యమానికి మార్గదర్శిక ఉపాధ్యాయుడు కామ్రేడ్ డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి ఈనెల 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉంటుందని, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్, మండల నాయకులు కిషోర్, అనీష్, లింబన్న, కట్ట రాములు, జమాల్, సంద్ర బక్కన్న పాల్గొన్నారు.

పైపులు వేసి డబ్బులు దండుకున్నారు

9 ఏళ్లలో జిల్లాలో చుక్క సాగునీరు ఇవ్వలేదు

కిసాన్ కేత్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి

జిల్లాలో 21 ప్యాకేజీ పేరుతో పైప్ లైన్ల ద్వారా నీరందిస్తామని పైపులు వేసి అధికార పార్టీ నాయకులు డబ్బులు దండుకున్నారని, సాగునీరు మాత్రం అందించలేదని కిసాన్ ఖేత్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో సాగునీటిపై, సమస్యలపై జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలను సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 ప్యాకేజ్ ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు వీలుగా ప్రాజెక్టు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. గ్రావిటీ ద్వారా నీరందించేందుకు ఆస్కారం ఉన్న కమిషన్ల కోసం పైపులైన్లతో నీరందిస్తామని చెప్పి పైపులు వేసి డబ్బులు దండుకున్నారన్నారు. చుక్కనీరు నిజామాబాద్ జిల్లాలో అందించలేదని ఇందుకు జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు సిగ్గుపడాలని అన్నారు. 21 ప్యాకేజీలో గ్రావిటీ ద్వారా సాగునీరు అందించేందుకు ఆస్కారం ఉన్న ఈ ప్రాజెక్టు రూపాన్ని మార్చి పైప్ లైన్ ద్వారా నీరు అందిస్తామని పైపులు వేసి, ఇప్పటివరకు చుక్క నీరు అందించలేదు అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా కూడా ఒక్క చుక్క నీరు కూడా రైతులకు అందలేదని తెలిపారు. పెట్టుబడి సాయం ఇప్పటికీ రైతుల ఖాతాల్లో పడలేదని తెలిపారు. సమయానికి పెట్టుబడి సాయం అందించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ విషయమై మంత్రి ప్రశాంత్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రబీలో జరిగిన వంట కొనుగోల్లలో దోపిడీ జరిగిందని, మంత్రి, ఎమ్మెల్యేలు నియంత్రించే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. దోపిడీలో మీకేమైనా వాటాలు ఉన్నాయని ప్రశ్నించారు. జిల్లాలో వందల కోట్ల కొనుగోళ్ల దోపిడీ జరిగిందని, దీనిపై ప్రభుత్వం విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శి తక్కూరి దేవేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్, నిమ్మ రాజేంద్ర ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఏర్గట్ల

తాళ్ళ రాంపూర్ గ్రామంలోని పీఏసీఎస్ సొసైటీ ఫంక్షన్ హల్ లో 2005-06 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు వారి పాత జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ..ఒకరినొకరు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



విద్యుత్ షాక్ తగిలి మేక మృతి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణంలోని లింగారెడ్డి పెట్ వార్డులో ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కి తగిలి మేక చనిపోయిందని బాధితుడు కాంశెట్టి లక్ష్మయ్య తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఎప్పటిలాగే ఉదయం మేకలను మేపటానికి తీసుకెళ్తుండగా ప్రమాదవశాత్తు మేక ట్రాన్స్‌ఫార్మర్‌కి తగలడంతో మేక మృత్యువాత పడినట్లు తెలిపారు. సుమారు 10 వేల వరకు నష్టం జరిగినట్లు భాదితుడు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్స్ చుట్టూ కంచె లేకపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు.



మృతి చేందిన మేక

డెస్క్ బెంచీలు, క్రికెట్ కిట్లు వితరణ

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర సరిహద్దులో గల మారుమూల మండల కేంద్రమైన మద్నూర్ బాలుర ఉన్నత పాఠశాలను గుర్తించి పాఠశాలకు 45 డెస్క్ బెంచీలు అలాగే రెండు క్రికెట్ కిట్లను దాదాపు రెండు లక్షల విలువైన సామాగ్రిని ప్రముఖ పారిశ్రామిక వేత్త దయానంద రెడ్డి సహకారంతో జడ్పీహెచ్‌ఎస్ మద్నూర్ బాయ్స్ పాఠశాలకు 45 డెస్క్ బెంచీలు, రెండు క్రికెట్ కిట్స్, వాలీబాల్ నెట్, వాలీబాల్‌లను, జూనియర్ కళాశాలకు వాలీబాల్ నెట్, వాలీబాల్‌ను పి.జీ.హెడ్మాస్టర్ సీతయ్య ద్వారా వితరణ చేయడం అభినందనీయమని మద్నూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ బండి వార్ విజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వి.భీమ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హరితహారంతోనే వృక్ష సంపద

- ఎమ్మెల్యే హనుమంత్ షిండే, ఎంపీ బీబీ పాటిల్

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/జుక్కల్/దోమకొండ

హరితహారం వల్లే వృక్ష సంపద పెరుగుతుందని ఎమ్మెల్యే హనుమంత్ షిండే, ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. సోమవారం మండలంలోని చిన్న తక్కడపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వృక్ష సంపదలో కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు అధికారులు మొక్కలు నాటి వాటికి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హనుమంత్ షిండే, ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ మండల, పరిసర ప్రాంత గ్రామాల వ్యాప్తంగా పచ్చదనం పరిస్థితి అధ్వానంగా ఉండేదని, స్మగ్లర్లు అడవులను యథేచ్ఛగా నరికివేయడంతో అంతరించి పోయాయన్నారు. ఫలితంగా అటవీ విస్తీర్ణం తగ్గిందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం పచ్చదనం పెంపొందించడానికి ఉపయోగపడిందని తెలిపారు. యేటా వానకాలం ప్రారంభం నుంచి మూడు నెలలపాటు హరితహారం కొనసాగుతోందని, అడవుల్లోని ఖాళీ ప్రదేశాలు, పల్లెలు, పట్టణాల్లో ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా, చెరువు, పొలాల గట్లు, ప్రజలు తమ ఇండ్లలో మొక్కలు నాటేలా అధికారుల చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితిష్ పాటిల్, ఎంపీపీ ప్రతాప్ రెడ్డి,సర్పంచ్ అశోక్ పటేల్, ఎంపీడీవో రాణి, సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఎంపీఓ సురేకాంత్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్‌లో మొక్కలను నాటుతున్న ఎమ్మెల్యే హనుమంత్ షిండే

హరితహారంలో ప్రజల భాగస్వామ్యం..

జుక్కల్ : హరిత హారం కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ వి.జితేష్ పాటిల్ అన్నారు. సోమవారం జుక్కల్ మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ బొంపెలి రాములు అధ్యక్షతన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితహారం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బీబీ పాటిల్ పాల్గొని ప్రసంగించారు. మొదటగా హరితహారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని ఆక్సిజన్ పార్క్‌లో మొక్కలను నాటారు. ఎంపివో యాదగిరి, ఏపీవో సవిత, ఈజీఎస్ సిబ్బంది, హరితహారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

దోమకొండ: మండల కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరితహార దినోత్సవం సందర్భంగా సర్పంచ్ అంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిలుగా జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, ఎంపీపీ శారద నాగరాజ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజలి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రతి ఒక్క చెట్లను నాటి వాటిని సంరక్షణ చేసి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని కోరుతున్నారన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు మండలంలో ప్రతి ఒక్కరూ తెలంగాణ హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని ఆకుపచ్చని తెలంగాణ మణిహారమని వాటిని కాపాడే సంరక్షించుకునే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపీటీసీ కడారి రమేష్, నిమ్మ శంకర్ ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, మాజీ వ్యవసాయ మార్కెట్ సొసైటీ చైర్మన్ కుంచాల శేఖర్, డైరెక్టర్ ఆసంశెట్టి పోశయ్య, వార్డు సభ్యులు బొమ్మెర శ్రీనివాస్, శ్రీధర్, వరలక్ష్మి ఐకేపీ రాజు, సెక్రెటరీ సౌజన్య, ఐకెపి మహిళలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కంచర్ల గ్రామంలో సోమవారం జరిగే కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పర్యటన విజయవంతం చేయాలని సర్పంచ్ చంద్రకళ మాధవరెడ్డి కోరారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గోవర్ధన్ ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయనున్నట్లు, అనంతరం హరిత దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



సమావేశంలో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన ఇతర పార్టీల కార్యకర్తలు సుమారు 30 మంది మాజీమంత్రి షబ్బీర్ అలీ వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని, రానున్న ఎన్నికల కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి దేవరాజ్ గౌడ్, ఎన్నారై జిల్లా కన్వీనర్ సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పిటిసి మృతి పార్టీకి తీరని లోటు



నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్

నవతెలంగా-భిక్కనూర్

మాజీ జెడ్పిటిసి సభ్యులు సత్య లింగం మృతి చెందడం పార్టీకి ఎంతో తీరని లోటని కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం మండల కేంద్రానికి వచ్చి ఆయన మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. మృతుడు సత్యలింగం జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులుగా, పట్టణ సొసైటీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందారు. నివాళులు అర్పించిన వారిలో పట్టణ సర్పంచ్ వేణు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ లింగాల కిష్టా గౌడ్, ఎంపీపీ గాల్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్, సొసైటీ అధ్యక్షులు భూమయ్య, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు నరసింహులు, సిద్ధిరామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ నాగభూషణం గౌడ్, నాయకులు మల్లేశం, ప్రభాకర్, నరసింహులు, రాజిరెడ్డి, భూమి రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

బోధన్ ఎమ్మెల్యేను కలిసిన ఎడపల్లి మహిళ ప్రజాప్రతినిధులు



బోధన్ ఎమ్మెల్యేని కలసిన మహిళ ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండల మహిళా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోధన్ ఎమ్మెల్యే ఎండి షకిల్ అమీర్‌ను ఆయన నివాస గృహంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పూల మొక్కలను అందించారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న జరిగిన అభివృద్ధి పనుల విషయాలపై ఎమ్మెల్యే మహిళా ప్రజాప్రతినిధులతో చర్చించారు. గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు సిసి డ్రైనేజీలతోపాటు అభివృద్ధి పనులు బాగానే జరుగుతున్నాయని మహిళ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేకు వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి ఎడపల్లి మండలాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకొస్తానని హామీ ఇచ్చినట్లు మహిళ ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, తానాకలాన్, ఎడపల్లి ఎంపీటీసీలు బిల్లా సుమలత అనిల్‌రెడ్డి, గుంజది మనిషారెడ్డి, తానాకాలన్ సర్పంచ్ పల్దా భాస్కర్‌రెడ్డి, ఎడపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని టీజీవీపీ డిమాండ్ చేసింది. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నాగిరెడ్డిపేట్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లేకపోవడం చాలా సిగ్గుచేటని, ఎందుకంటే పిల్లలు చాలా తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ తక్షణమే ఇక్కడ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జీ అల్లూరి ముదిరాజ్, అశోక్, వంశీ, శ్రీను, విజయ్, భాను, ప్రశాంత్, ప్రసాద్, విక్రమ్, రవి, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులకు బీసీబంధు వర్తింప చేయాలి

నవతెలంగాణ-బిచ్కుంద

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అందించే లక్ష రూపాయలు రుణం మున్నూరు కాపు కులస్తులకు వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని బిచ్కుంద మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ రవికాంత్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం బిచ్కుంద మున్నూరు కాపు అధ్యక్షులు హాజీ బాల్రాజ్ మాట్లాడుతూ మున్నూరు కాపులు బ్యాక్వర్డ్ క్లాస్ బీసీ డీ గ్రూపులో ఉండడం వలన ఓసీలతో సమానమైనటివంటి కాంపిటీషన్ పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని, వ్యవసాయమే ఆధారం చేసుకుని నలుగురికి అన్నం పెట్టడానికి కాపులందరూ బాగుంటేనే అది సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాలను మనుగడలోకి తీసుకొని ఇతర కులవృత్తులకు ఏ విధంగానైతే ప్రభుత్వ చేయూత ఇస్తున్నారో అదే విధంగా మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో ఉన్న మున్నూరు కాపులను ఎస్టీలుగా అక్కడి ప్రభుత్వం గుర్తించిందని ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం కూడా గుర్తించి మున్నూరు కాపులను ఎస్టీలో చేర్చవలసిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు బంధును ప్రవేశపెట్టి వ్యవసాయానికి అవసరమైనటువంటి యంత్ర పరికరాలను లేదా ఆర్థిక సహాయం తప్పకుండా అందించాలన్నారు. ఆయన వెంట హాజీలక్ష్మణ్, గడ్డంఅరవింద్, నాల్చర్ శ్రీనివాస్, సుంకర రమణ, ధర్పల్లి అశోక్, పత్తి లక్ష్మణ్, చింతల్ శ్రీనివాస్, బాల్ కిషన్ మండలం మున్నూరు కాపు సంఘం సభ్యులు, కులస్తులు ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న మున్నూరు కాపు సభ్యులు

రైతుల సమస్యలపై తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-ఎడపల్లి

అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రైతుల సమస్యలపై సోమవారం ఎడపల్లి తహసీల్దార్‌కు ఆ నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు సౌకర్యం కల్పించాలని, స్వామినాథన్ సిఫారసుల మేరకు కనీస మద్దతు ధరను ప్రకటించాలన్నారు. రబీ సీజన్లో నష్టపోయిన వాణిజ్య పంటలకు రూ.లక్ష చెల్లించాలని, రుణమాఫీ ఏకకాలంలో చేయాలన్నారు. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్, హనుమాన్లు, సుదర్శన్, కే.రవి, వైద్యనాథ్, రెంజల్ చిన్నపోశెట్టి, చింతల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న మదన్ మోహన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని సాతెల్లి, రేపల్లెవాడ గ్రామాలలో పల్లెపల్లెకూ కాంగ్రెస్ గడపగడపకూ మదన్ అన్న (హాథ్ సే హాథ్ జోడో) కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మదన్ మోహన్ గడపగడపకూ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరిచే కార్యక్రమాలు రైతులకు 2 లక్షల రుణమాఫీ, ఆడపడుచులకు రూ.500 గ్యాస్ సిలిండర్, నిరుద్యోగ యువతకు రూ.2లక్షలు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా రూ.5లక్షలు గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అజహర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ బంధు ఇవ్వాలి



ధర్న చేస్తున్న ముదిరాజ్ సంఘ నాయకులు

- జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక మార్కెట్ కార్యాలయంలో సోమవారం ముదిరాజ్ హక్కులపై ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండల ముదిరాజ్‌లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రతీ కుటుంబానికి 10 లక్షల రూపాయలు "ముదిరాజ్ బంధును" ప్రభుత్వం ఇవాలని జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యక్షంగా ప్రభుత్వం నగదు రూపంలో ఆర్థిక సహాయం అందించిందని ఆయన అన్నారు. కానీ ముదిరాజులకు ఇంత వరకు కనీస సహకారం అందించిన పాపాన పోలేదని విమర్శించారు. బిసి సంక్షేమ పథకాల పేరుతో ముదిరాజ్ సామాజిక వర్గానికి మొండిచేయి అందించిందని ఆరోపించారు. సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి అవకాశాలు లేక తీవ్రంగా దెబ్బతిన్న ముదిరాజ్ కుటుంబాలే ఈ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నాయన్నారు. చితికిన బతుకులను చిన్నాభిన్నం జీవితాలతో వున్న ముదిరాజ్ జాతిని అదుకోవడానికి 10లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లంతా ఏకమై పోరాటం చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలల్లోని ముదిరాజ్ నిరుద్యోగులు, విద్యార్థులు యువత, మహిళలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా జాతికి ఆర్థిక సహాయం పొందడానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రకాలుగా ముదిరాజ్‌లు వివక్షతకు గురౌతున్నారని అన్నారు. కార్యక్రమంలో మర్రి బాలకిషన్ ముదిరాజ్, ప్యాలల రాములు, బైండ్ల పోచన్న, సంతోష్, కోర్న నారాయణ, శ్రీకాంత్, అన్ని గ్రామాల సర్పంచ్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఒంటి పూట బడిని నిర్వహించాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెలాఖరు వరకు పాఠశాలలు, కళాశాలలు ఒక పూట నడపాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యం.డి. ముజిబొద్దీన్, ప్రధాన కార్యదర్శి కాంబ్లె గోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభం నుంచి ఒక పూట బడి నడుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర ఎండలు, వడగాలుల ప్రభావం ఉన్నందున ఎవరును ఇంటి నుండి బయటికి రావద్దని వాతావరణ శాఖ హై అలర్ట్ జారీ చేసిందని ఇప్పటికే రాష్ట్రంలో అక్కడక్కడ విద్యార్థులు, ఉపాధ్యాయులు వడదెబ్బకు గురి అయి అనారోగ్యం పాలవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలు, కళాశాలలు ఒక పూట నడుపుటకు తగు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున ప్రభుత్వం విద్యా వాలంటీర్లను నియమించాలని వారు కోరారు.

పార్టీ కార్యకర్తల పనికి పారితోషికం అందజేత

- జడ్పీటీసీ అంబర్‌సింగ్

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషించిన ఎన్రోలర్స్ సేవలను గుర్తించి జడ్పీటీసీ అంబర్‌సింగ్ సోమవారం ఎన్రోలరుకు 5000ల చొప్పున 9 మందికి 45000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త కష్టాన్ని గుర్తించి ప్రోత్సాహిస్తామన్నారు. పార్టీ బలోపేతానికి మూల స్థంభాలు కార్యకర్తలేనని అన్నారు. బాన్సువాడ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగిరేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2024 లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అన్నారు. పారితోషికం అందజేత కార్యక్రమంను చేపట్టిన జడ్పీటీసీ అంబర్ సింగ్ ను పార్టీ నాయకులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో వైస్ ఎంపీపీ దశగౌడ్, మండల అధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్, కిసాన్ కెత్ అధ్యక్షులు గుర్ల మల్లయ్య, కోఆప్షన్ మెంబర్ షబ్బీర్, లక్ష్మాపూర్ అధ్యక్షులు వడ్ల రాజు, మైనారిటీ అధ్యక్షులు లతీఫ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కృష్ణ, సల్మాన్, డప్పు సాయిలు, యూసుఫ్, రవి, పోతరాజు మహేందర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పారితోషికం అందజేస్తున్న జడ్పీటీసీ అంబర్‌సింగ్

18 సంవత్సరాలు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



మహాసంపర్క్ కార్యక్రమంలో ఓటు హక్కును నమోదు పై అవగహన

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో 9సంవత్సరాల మోదీ సుపరిపాలన సందర్భంగా మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొత్త ఓటర్ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి బిజెవైఎం జిల్లా అధ్యక్షులు బంగ్లా చైతన్య గౌడ్, మండల అధ్యక్షులు నరేష్, పట్టణ అధ్యక్షులు శంకర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కురుమ సాయిబాబా, బిజెవైఎం జిల్లా నాయకులు అరవింద్, సుభాష్, మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్, యువనాయకులు శ్రీనివాస్, రమేశ్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ పేద విద్యార్థులకు అండగా ఉంటాం

నవతెలంగాణ-భిక్కనూర్

కురుమ కులానికి చెందిన పేద విద్యార్థులకు అండగా ఉంటామని కురుమ యువ చైతన్య సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబల్ల సాయి నిఖిల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి పట్టణ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కురుమ ఉత్తమ విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కురుమ విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాలలో ముందుకు వెళ్లాలని, కష్టపడి చదువుకునే విద్యార్థులకు అండగా నిలుస్తామని తెలిపారు. 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి మెమొంటోలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు అంబల్ల మల్లేశం, కురుమ సంఘం ప్రతినిధులు బీరయ్య, మల్లయ్య, బిక్షపతి, తదితరులు ఉన్నారు.



10లో ప్రతిభ చూపించిన విద్యార్థులను సన్మానిస్తున్న నాయకులు

గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ సమీపంలో గల గోసంగి కాలనీ వద్ద కమాన్ నిర్మాణం ఏర్పాటుకు భూమిపూజ చేసి పనులను సర్పంచ్ నల్లపు అంజలి, జడ్పీటీసీ తీగల తిరుమలగౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజలి, జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ నిధులు ద్వారా నాలుగు లక్షల 80వేల రూపాయలతో గోసంగి కాలనీ కమాన్ నిర్మాణం ఏర్పాటు చేస్తామని, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు, నాయకులు రమేష్, కుంచాల శేఖర్, పోచయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, షమ్మీ తదితరులు పాల్గొన్నారు.



కమాన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సస్పంచ్, జడ్పీటీసీ

సర్టిఫికెట్ల వెరిఫికేషన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూటుమెంటు బోర్డు నిర్వహిస్తున్న సర్టిఫికేషన్ వెరిఫికేషన్ ప్రక్రియ అదనపు డి.సి.పి (ఎ.ఆర్) గిరిరాజు ఆద్వర్యంలో సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఐదోరోజు 600 మంది అభ్యర్థులను పిలవగా 529 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి (ఎఓ) బి. శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, మక్సూద్ హైమద్ గోవింద్ మరియు సిపిఓ కార్యాలయ సిబ్బంది, రిజర్వు విభాగం సిబ్బంది ఐటీకోర్ సిబ్బంది పాల్గొన్నారు.

బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్‌గా దండి వెంకట్

- రాష్ట్ర కమిటి సభ్యులుగా సబ్బని లత, కాంబ్లె మధు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 17,18 తేదీలలో ఓంకార్ భవన్ హైదరాబాద్‌లో జరిగిన బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి సమావేశాల్లో నిజామాబాద్ జిల్లాకు చెందిన దండి వెంకట్ రాష్ట్ర కన్వీనర్ గా రాష్ట్ర కమిటి సభ్యులుగా సబ్బని లత, కాంబ్లీ మధులు ఎన్నికయ్యారు. బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్‌గా నల్లా సూర్యప్రకాష్ రాష్ట్ర కన్వీనర్లుగా దండి వెంకట్ నిజామాబాద్ జిల్లా, కె.పర్వతాలు నల్గొండ జిల్లా, వనం సుధాకర్-మియాపూర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించడమే బీఎల్ఎఫ్ లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆధిపత్య కులాల యాజమాన్యంలో రాజకీయ పార్టీలను ఓడించి బహుజన వామపక్ష ప్రజాస్వామ్య శక్తుల ఐక్యత కోసం ఉద్యమించాలి పిలుపునిచ్చారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టగొట్టే చర్యలను వీడనాడాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్మికులు

మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టగొట్టే చర్యలను విడనాడాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మండిపడ్డారు. సోమవారం ఎంఈఓ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని శంకర్ భవన్ పాఠశాలలోగల ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంఈఓకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. 2022 మార్చిలో అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని, అప్పటినుండి నుండి ఏరియర్స్‌తో సహా చెల్లించాలని అన్నారు. కొత్త మెనూకి బడ్జెట్ పెంచాలని, పెండింగ్ బిల్లులు తక్షణం విడుదల చేయాలని, జిల్లాలో 8 కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయని, రెండు కోట్ల రూపాయలు విడుదల చేశామని చెప్తున్నప్పటికీ ఇంకా కార్మికుల ఖాతాల్లోకి చేరలేదని తెలిపారు. 9, 10 తరగతులకు ఐదు నెలల గుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. బిల్లులు రాకపోయినా గుడ్లు పెట్టాలని, నూతన మెనూ అమలు చేయాలని హెడ్మాస్టర్లు మధ్యాహ్న భోజన నిర్వాహకులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఈ వేధింపులను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు, పెండింగ్ బిల్లులు చెల్లించిన అనంతరమే, గుడ్లు, నూతన మెనూ అమలు చేస్తామని అంతవరకు చేసేది లేదని, బలవంతం చేస్తే ఆందోళనను ఉదతం చేస్తామని హెచ్చరించారు,

గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి, కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. మధ్యాహ్న భోజన నిర్వహణకు ధరలకనుగుణంగా బడ్జెట్ కేటాయింపులే తక్కువని, అవి కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని, దీంతో కార్మికులు అప్పులు చేసి వంటచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోడి గుడ్లు పెట్టలేదన్న సాకుతో కార్మికులను వేధిస్తూ తొలగిస్తున్నారని, మరో పక్క గుడ్డు పెట్టడానికి అంగీకరించని స్వచ్ఛంద సంస్థలపై ప్రేమ చూపిస్తున్నారని, ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలో శేరిలింగంపల్లి, గండిపేట, మొయినాబాద్, రాజేంద్రనగర్ మండలాల్లో 190 పాఠశాలలను అక్షయ పాత్రకు ఇవ్వాలని నిర్ణయించారని తెలిపారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, గుడ్డుకు అదనంగా బడ్జెట్ను కేటాయించాలని లేదా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని తెలిపారు. ఈనెల 20 నుండి కొత్త మెనూ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం హుకుం జారీ చేసిందని, ఇప్పుడున్న మెనూకే కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదు. పైగా కొత్తగా కిచిడీ, మిక్స్ వెజిటబుల్ కర్రీ, వెజిటేబుల్ బిరియాని,కోడి గుడ్లు పెట్టాలని నిర్ణయించిందన్నారు. అందుకు బడ్జెట్ కేటాయించకుండా ఈ కొత్త మెనూ పెట్టడం సాధ్యం కాదని అన్నారు. ప్రభుత్వం కొత్త మెనూకి బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నాయకులు సురేందర్ రెడ్డి, పర్వవ్వ, సాయిలత, మానస తదితరులు పాల్గొన్నారు.

ఉపా కేసు పెట్టడం చట్ట వ్యతిరేకం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రొఫెసర్ హరగోపాల్‌తో సహా 152మంది మీద తప్పుడు ఉపా కేసు పెట్టడం చట్ట వ్యతిరేకమని, ఈ ఉపా కేసులు వెంటనే విత్‌డ్రా చేసుకొని వారికి క్షమాపణ చెప్పాలని నిజామాబాద్ జిల్లా జేఏసీ ఛైర్మన్ భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్, విమలక్క, సంధ్య నిజామాబాద్‌కు సంబంధించిన ఆల్గోట్ రవీందర్ వీరందరూ ప్రజా సమస్యలపైన పోరాడుతున్న తెలంగాణ వాదులు, మహిళా సంఘాల నాయకులపై ఉపా చట్టం అమలు చేస్తే సంవత్సరాల తరబడి జైల్లో ఉంచుతున్నారని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపైన, హక్కులపైన ప్రశ్నిస్తే దేశద్రోహం అవుతుందా అని ప్రశ్నించారు. ఎన్నోసార్లు తెలంగాణ పోరాటంలో హరగోపాల్‌తో సమావేశంలో పాల్గొన్న, ఎన్నోసార్లు వారి సలహాలు తీసుకున్న సీఎం ఈరోజు వాళ్లను దేశద్రోహులుగా చెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. సీఎం చెప్పకుండా 152 మందిపై కేసు పెట్టే ధైర్యం పోలీస్ డిపార్ట‌మెంట్‌కు లేదని, దీని వెనుక సీఎం హస్తం ఉన్నదని స్పష్టం అవుతుందని తెలిపారు. ప్రజా గొంతుకై ప్రశ్నిస్తున్న ప్రజా నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం మానుకొని వెంటనే కేసులు విత్‌డ్రా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు, మేధావులు ఈ చర్యలను తీవ్రంగా ఖండించాలని, కలిసికట్టుగా పోరాటం చేయాలని కోరారు.

ఉద్యమకారులపై రాజద్రోహం కేసులు పెట్టడం సిగ్గుచేటు

- సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి దేవారాం

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న నాయకులు

ప్రజల తరపున ప్రశ్నించే నాయకుల పై పేద ప్రజల కోసం వాళ్ళ హక్కుల కోసం ఉద్యమించే వ్యక్తులపై రాజ్య ద్రోహం కేసు పెట్టడన్ని నిరసిస్తూ సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బి దేవారం మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో వారిని ఎదిరించిన వారికి ప్రశ్నించిన వారికి ఉద్యమకారులను అణగదొక్కడానికి ఉప చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికీ కానీ విదేశీయులు తెచ్చిన చట్టాలను రద్దు చేయకపోవడం ఏంటని అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ తో సహా మిగతా వారిపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యంపై దాడి అని వారన్నారు. ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని ప్రభుత్వం భయపడి ఐదుగురిపై కేసులు తీసేసిందని తెలిపారు. మిగతా వారిపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి బట్టు కిషన్, రాజన్న, ఆకుల గంగారాం, రమేష్, సత్తెమ్మ, పద్మ, లక్ష్మి, శ్రీనివాస్ ,,బొట్ల రాజు, విజయ్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ధర్మ సమాజ్ పార్టీ భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జిల్లా కేంద్రంలో మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా నాయకులు మైపాల్ సోమవారం తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధర్మ సమాజ పార్టీ నాయకులు మైపాల్ మాట్లాడుతూ.. ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశారదన్ మహారాజ్ ఈనెల 20న నిజామాబాద్ జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావం అనంతరం మొట్ట మొదటి సారిగా జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లాలో 2వేల బైక్‌లతో భారీ ర్యాలీతో ఆహ్వానం పలుకుతున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మహిపాల్ మహారాజ్ అన్నారు. జిల్లాలోని దాస్ నగర్ నుంచి పూలాంగ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహేష్, నితిన్, మహేష్, ఉమేష్, నిశాంత్, రంజిత్, శ్యామ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని న్యూ హరిజోన్స్ పాఠశాలలో సోమవారం భోజన విరామ సమయంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్ అండ్ సైన్స్‌లో మెరిట్ సాధించిన పిల్లలకు ఫ్రెండ్లీ పోలీస్, లయన్స్ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగి బహుమతులను అందజేయడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ భుస రత్నాకర్ అన్నారు. మెరిట్ సాధించిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముప్కాల్ ఏఎస్సై తొగర్ల సురేష్, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చాకు లింగం, సభ్యులు విక్రమ్, కనకయ్య, జాపు భూమన్న, పాఠశాల కరస్పాండెంట్ భూస రత్నాకర్, ప్రిన్సిపాల్ చంద్రవిలాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ-పర్కి

కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యువ నేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు శనిగరం కిసాన్ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ దేశానికి ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

కోమటికుంట చెరువు కబ్జా

- రోడ్డు పనులను అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ మోర్తాడ్


పనులు అడ్డుకున్న గ్రామస్తులు

మండలంలోని వడ్యాట్ గ్రామంలో కోమటికుంట చెరువు కబ్జాకు పాల్పడడంతో గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం పనులను అడ్డుకున్నారు. ప్రయివేటు వ్యక్తికి చెందిన కోమటికుంటను ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితమే లక్షల రూపాయలు నిధులు వెచ్చించి మరమ్మత్తులు చేయించింది. కానీ ఈ కుంటను కమ్మర్‌పల్లి మండలం హసకొత్తూరు గ్రామానికి చెందిన గడ్డం రాజేశ్వర్ అనే వ్యక్తి కొనుగోలు చేశానని, కట్ట పైనుండే రోడ్డు నిర్మాణం పనులు చేపడుతూ నీటి నిల్వ లేకుండా చేస్తుండడంతో గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తూ పనులను అడ్డుకున్నారు. పనులు అడ్డుకునే సమయంలో తమ ఇష్టానుసారంగా మాట్లాడడం పట్ల గ్రామస్తుల ప్రయివేటు పట్టా భూమి అయినప్పటికీ ప్రభుత్వం నిధులు వెచ్చించి మరమ్మతులు చేసిందని అన్నారు. గ్రామస్తులు అనుమతి లేకుండా ఇష్టానుసారంగా తూము తొలగిస్తూ రోడ్డు నిర్మాణం పనులు చేయడం సరికాదని అన్నారు. కోమటికుంట నుండి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం పట్ల రాబోయే వర్షాకాలంలో నీటి నిలువ పెరిగి పంట భూములు నీటి పాలు అయ్యే అవకాశం ఉందని, రోడ్డు నిర్మాణం పనులు ఆపాలంటూ గ్రామస్తులు కోరారు. పనులు ఆపకపోవడంతో గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో కోమటికుంట చెరువు కుంటలో పోసిన మట్టిని తొలగించారు. తాను కొనుగోలు చేసిన కోమటికుంట చెరువులో పనిచేస్తుండగా గ్రామస్తులందరూ అడ్డుకుంటున్నారని సదరు రైతు గడ్డం రాజేశ్వర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చేరుకుని ఇరువర్గాలతో చర్చించారు. తమ గ్రామానికి చెందిన కోమటికుంట చెరువులో ఎలాంటి పనులు చేపట్టిన గ్రామస్తులు ఒప్పుకోరంటూ పోలీసులకు వివరించారు.

ఎమ్మార్పీ ధర అమలు అయ్యేనా

- బస్టాండ్‌లో రూ.2నుంచి 5వరకు ఎక్కువ ధరలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ప్రధాన బస్టాండ్‌లో దుకాణ దారుల ఇష్టారాజ్యం సాగుతోంది. దుకాణాలకు కేటాయించిన స్థలంకంటే ముందుకు వస్తువులను పెడుతున్నారు. దీంతో ప్రయాణికులు రాకపోకలు సాగించేందులకు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు తినుబండారాలు, కూల్‌డ్రింక్‌లు, వాటర్ బాటిళ్లను ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువ ధరకు విక్రయిస్తూ ప్రయాణికులను దోపిడీ చేస్తున్నారు. దీన్ని పట్టించుకునేవారు చర్యలు తీసుకునేవారు లేకుండాపోయారు. నిజామాబాద్ ప్రధాన బస్టాండ్‌లో నిర్వహించే తినుబండారాల దుకాణాలు, ఇతర దుకాణాలు కేటాయించిన స్థలం కంటే ముందుకు పెట్టి అమ్మకాలు చేస్తున్నారు. ఆర్టీసీ సంస్థ దుకాణదారులకు అగ్రిమెంట్ చేసుకునే ముందు ఒక నిర్ణీత స్థలాన్ని కేటాయించడం జరుగుతుంది.

నిర్ణీతస్థలంకంటే ముందుకు వస్తువులను పెట్టడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతోంది.ఇంత పెద్ద బస్టాండ్ లో కూడా దుకాణదారులు వస్తువులను ముందుకు పెట్టి ఉంచడంతో ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు, అదే కాకుండా ప్రస్తుతం వేసవికాలం కావడంతో వాటర్ బాటిల్, కూల్ డ్రింక్స్ కోసం వచ్చే ప్రయాణికులకు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలతో 2 నుంచి 5 రూపాయల ఎక్కువ ధరలతో తాగునీటి బాటిలను అమ్ముతున్నారు అని ప్రయాణికులు ప్రశ్నించడం, కూల్ వాటర్ అయ్యే ఖర్చు అంటూ దుఖను దారులు జవాబు ఇస్తున్నారు. అంతేకాకుండా తినుబండారాలపై ముద్రించిన ధరల కంటే ఎక్కువ ధరలకే అమ్ముతున్నారని, అదేవిధంగా తినుబండారాలపై వస్తువులను తయారుచేసిన తేదీలను ముద్రించినప్పటికీ అది ఎప్పటి వరకు వ్యాలిడిటీ ఉంటుందో ఆ వస్తువులపైన కొన్నింటికి ముద్రించకపోవడంతో ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణదారులు ఉన్న ధరల కంటే ఎక్కువ ధరలకే అమ్మకం చేయడంతో ప్రయాణికులు నష్టపోతున్నారు. తినుబండారాలు తక్కువ క్వాంటిటీ (50గ్రా) కి సంబంధించినవి లేకపోవడంతో ఎక్కువ క్వాంటిటీ(100గ్రా) తినుబండారాల వస్తువులు ఉండటంతో ధరలు ఎక్కువగా ఉంటున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దుకాణాలు నిర్ణయించిన స్థలానికే ఏర్పాటు చేసుకున్నారా.. పెట్టిన దుకాణాల పైన అధికారులు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా...? అని, ఎమ్మార్పీ ధరలపైన పర్యవేక్షణ చేస్తున్నారా.. అని, బస్టాండుకు వచ్చే ప్రయాణికులు అంటున్నారు.

కలెక్టరేట్ ఎదుట ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్


వినతిపత్రం అదజేస్తున్న పెన్షనర్లు

పే రివిజన్ కమిటీని నియమించి జూలై నుండి పెన్షన్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, బకాయి పడ్డ డీఏలను వెంటనే విడుదల చేయాలని , ఈ కుబేర్‌లో పెండింగ్ లో ఉన్న బిల్లులకు నగదు చెల్లించాలని, రూ.398 రూపాయలతో పని చేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. వైద్యం అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రులలో అనుమతించాలని, మెడికల్ బిల్లులను సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంగా నెల రోజుల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. మెమోరాండాన్ని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు సమర్పించారు. కార్యక్రమంలో పెన్షనర్ల నాయకులు కే. రామ్మోహన్రావు, మదన్మోహన్, ఈవీల్ నారాయణ, సుదర్శన్ రాజ్, శిర్ప హనుమాన్లు, అందే సాయిలు, లావు వీరయ్య ముత్తారం నరసింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ నందు పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు , ఏ ఐ సి సి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి ప్రధాన కార్యదర్శులు గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నఫరత్ చొడో భారత్ జోడో అనే నినాదంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి భారత దేశ ప్రజలందరూ ఒకటేనని, బడుగు బలహీన వర్గాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతుంటే వారికి మనో ధైర్యాన్ని అందించారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తుంటే రాహుల్ గాంధీ అలుపెరుగని పాదయాత్ర చేసి భారత్ జోడో పేరుతో దేశ ప్రజలందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చారని ఆయన అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల లక్ష్యమని, కావున ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలిపారు. రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముప్పాగంగారెడ్డి, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు వేణురాజ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతి రెడ్డి రాజారెడ్డి, కేశ మహేష్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల్ కాంగ్రెస్ కార్యాలయం లో నిర్వహించినట్టు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు సొప్పరి వినోద్, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, మండల జిల్లా జనరల్ సెక్రెటరీ గన్న లక్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ బాలయ్య, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు అభిలాష్, బీసీ సెల్ అధ్యక్షులు రవి, సీనియర్ నాయకులు జెడి మల్లేష్, మండల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్ , మైనారిటీ మండల్ వైస్ ప్రెసిడెంట్ రైమత్ అలీ మైనార్టీ మండల్ యువజన విభాగం అధ్యక్షులు నియమత్ అలీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముప్కాల్: ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు నిమ్మ మయూర్ ఆధ్వర్యంలో పేదలకు బియ్యం, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ నాయకులు దస్తగిరి, సుకీత్, నరేష్, నందన్, వంశీ తదితరులు పాల్గొన్నారు..

చెన్న నిత్యశ్రీకి సన్మానం


జక్రాన్‌పల్లి : నిత్యశ్రీని సన్మానిస్తున్నపద్మశాలీ సంఘం సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్/జక్రాన్‌పల్లి

పట్టణానికి చెందిన సామాజిక సేవకులు పట్వారి తులసి కుమార్ ఇటీవల విడుదలైన నీట్ మెడిసిన్ విభాగంలో 2,969 ర్యాంక్‌ను సాధించి ఎంబీబీఎస్ కోర్సులో చేరబోతున్న చెన్న నిత్యశ్రీకి పూలమాల శాలువాతో సత్కరించి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా నిత్యశ్రీ మాట్లాడుతూ డాక్టర్ కోర్సు పట్టుదలతో చదివి కార్డియాలాజిస్ట్‌గా తన వంతు వైద్య సేవలు అందిస్తానని అన్నారు. ప్రోత్సహించిన తల్లిదండ్రులు, గురువులకు పాదాభివందనాలు అని తెలిపారు. సమాజంలో నాలాంటి విద్యార్థులకు ప్రోత్సహించడంలో తమ వంతు సేవలందిస్తున్న పట్వారి తులసి కుమార్ సేవలు నేటి విద్యార్థులకు ఆదర్శమని వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వారి తల్లిదండ్రులు శ్రీమాన్ ,రూప, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లి పద్మశాలీల ఆధ్వర్యంలో నిత్యశ్రీకి సన్మానం

జక్రాన్‌పల్లి: మండలంలోనా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిత్యశ్రీ ఆల్ ఇండియా నీట్ ఎగ్జామ్‌లో 2969 ర్యాంకు రావడంతో బ్రాహ్మణపల్లి గ్రామస్తులు నిత్యశ్రీని సన్మానించి ప్రోత్సాహక బహుమతిని అందించామని మాజీ సర్పంచ్ శేఖర్ తెలిపారు. బ్రాహ్మణపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ శ్రీపతి శేఖర్ మాట్లాడుతూ డాక్టర్ చదువు కోసం 20 లక్షల మంది ఆల్ ఇండియాలో పరీక్ష రాస్తే అందులో ర్యాంకు రావడం గర్వకారణం అన్నారు. 10116 ప్రోత్సాహక బహుమతి అందించారు. డాక్టర్‌గా రాణించి గ్రామానికి సేవ చేయాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రుద్ర రాజేశ్వర్ జక్కం మమత, సాయిలు, గాండ్ల శ్రీనివాస్, రుద్ర రాజేశ్వర్, రుద్ర రాజేందర్, గంగాధర్, శ్రీమన్, పంచాక్షరి, స్వామి, నాందేవ్, రవి పాల్గొన్నారు

సీఎం సహాయనిధికి రూ.25 వేల చెక్కు అందజేత


జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు నునుగొండ అంజయ్య తన జన్మదినం సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధికి చేయూతగా రూ.25 వేల రూపాయల చెక్కును తహశీల్దార్ పి.శ్రీకాంత్ కు అందజేశారు. ప్రజాప్రతినిధులు, మండల అధికారుల సమక్షంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ వెంకట్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు మునిరోద్దీన్, ఎంపీడీవో దామోదర్, తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపీవో భరత్ చంద్ర, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు..

లయన్స్ క్లబ్ నవ నాథపురంకు 6 అవార్డులు


అవార్డులు అందుకున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

2022 -2023 డిస్ట్రిక్ట్ గవర్నర్ అందచేసిన అవార్డ్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం క్లబ్‌కు ఆరు అవార్డులు వచ్చాయి. 320 డి లో 120 క్లబ్ లు ఉన్నాయి. బెస్ట్ హంగెర్ రిలీఫ్ బెస్ట్ ప్రెజెంటేషన్, బెస్ట్ స్కిల్ డెవలప్‌మెంట్, ఐ స్క్రీనింగ్ ఔట్ స్టాండింగ్ వచ్చినట్టు అధ్యక్షులు - లయన్ చెన్న రవికుమార్ సోమవారం తెలిపారు. బెస్ట్ డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ - లయన్ సుధీర్ బాబుకు వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ ఎ చిన్న రెడ్డి, లయన్ మల్లా రెడ్డి, మోహన్ దాస్, లక్ష్మి నారాయణ, డాక్టర్ భుజంగ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడుతా

- మాజీ మేయర్ ధర్మపురి సంజయ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ పరిధిలోని వెంగళరావు కాలనీ వాసులతో నిజామాబాద్ మాజీ ధర్మపురి సంజయ్ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ పరిధిలోని వెంగల్ రావ్ కాలనీ వాసులతో ఏర్పాటు చేశారు. కాలనీవాసులు వారి సమస్యలను, ఇబ్బందులు, నీటి సమస్య, రోడ్ల సమస్య పరిసర ప్రాంత పరిశుభ్రత సమస్యలు, ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మురికి కాలువలు, విద్యుత్, వీధి కుళాయిలు, వీధి దీపాలు ఇలా ఎన్నో విషయాలను కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ దృష్టికి తీసుకువచ్చారు. తప్పక కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఏ విధంగా గెలిచిన నాటి నుంచే అమలుచేస్తుందో అదేవిధంగా సమస్యలకి తప్పక పరిష్కరించనుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి అన్ని ప్రాంతాలు నగరాలు, పట్టణాల అభివృద్ధికి కారణమవ్వాలని, అందరికి అండగా ఉండి పోరాడుతానని సంజయ్ హామీనిచ్చారు.